వాయిస్ టుడే
జగిత్యాల - మీ నగరం

హైదరాబాద్
బుధవారం, 25 జూన్ 2025

సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి నూతన కమిటీ నియామకం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-24 వాయిస్ టుడే: పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి కార్యకర్తలు నలభై ఐదు మంది సభ్యులతో కలిపి నూతన బిజెపి కమిటీ ప్రకటించడం జరిగింది. ఈ కమిటీ మంగళవారం నుంచి నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని, పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నూతన కమిటీ ఎటువంటి స్వార్థం లేకుండా పట్టణంలోని ప్రతి వార్డులో, ప్రతి బూత్ లలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం నూతన కమిటీ పని చేస్తుందని తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అందరికీ బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి కమిటీ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా, ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్,ఎలవేని తిరుపతి,భూసారపు సంపత్ ప్రధాన కార్యదర్శులుగా, కందునూరి కుమార్,గుడ్ల వెంకటేష్, కార్యదర్శులుగా బుర్ర సతీష్ గౌడ్, వేముల శ్రీనివాస్, కొయ్యడ శ్రీకాంత్ పోచంపల్లి ఈశ్వర్, కోశాధికారి గా రామిడి రవీందర్, తో పాటు ముప్పై నాలుగు మంది బిజెపి సభ్యులతో బిజెపి కమిటీ ప్రకటించడం జరిగింది. ఈ నియామకం అయిన సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి కమిటీ సభ్యులందరికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి బిజెపి బలోపేతం కోసం పని చేసి అధిక సంఖ్యలో స్థానాలు గెలుచుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తెలిపారు..

అంబేద్కర్ విగ్రహాల ను ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 25 హుస్నాబాద్ ప్రతి నిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని ప్రభుత్వం కఠినమైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.వికారాబాద్ జిల్లా పట్టం పహాడ్ మరియు ఖమ్మం జిల్లా కనిగిరి సిరిపురంలో గుర్తుతెలియని దుండగులు విగ్రహాలను ధ్వంసం చేశారు వికారాబాద్ జిల్లా కులచెర్ల మండలం పుట్టపహాడ్ ఖమ్మం జిల్లా వైరా మండలంలో కనిగిరి గ్రామములో అర్ధరాత్రి దాటిన తర్వాత శనివారం రోజున గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు అంబేద్కర్ విగ్రహాలను తల భాగం చేతి భాగాలు దెబ్బతినగా ఒక చెయ్యి విరిగి కింద పడింది అంబేద్కర్ ముక్కుకు నల్ల రంగు పూయడం దుండగులు కళ్లద్దాలను ధ్వంసం చేశారు భారతదేశంలో స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన కులవివక్ష ఇంకా కొనసాగుతూ రోజు రోజు పెరిగిపోవడం ఎస్సీ ఎస్టీ బీసీల పైన దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు భారతదేశ వ్యాప్తంగా జరగడం సిగ్గుచేటు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు కీర్తిస్తుంటే మనదేశంలో అంబేద్కర్ ను అవమానపరచడం సిగ్గుచేటు మహనీయుల విగ్రహాల కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పరుస్తూ మహనీయుల విగ్రహాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ విగ్రహాలను ధ్వంసం చేసే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ ఇటువంటి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహనీయుని విగ్రహాలను రక్షించే విధంగా అగంతకులు ధ్వంసం చేస్తున్న వారిపైన కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం.

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ సంబరాలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-24 వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతు లకు పెట్టుబడి సాయం రైతుల ఖాతాలల్లో జమ చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంతన్న సర్కార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ సుల్తానాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరిపారు, ఈ సందర్భంగా టపాసులు పేలుస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, అమిరీశెట్టి రాయలింగు, రాజలింగం, టికే ప్రభాకర్, ఎండి అమ్ముద్దీన్, (నన్ను), నల్లవెల్లి రాజమౌళి, గోస్కుల సదయ్య తో పాటు రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 25 హుస్నాబాద్ నియోజకవర్గం : సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో కోహెడ ఎస్సై అభిలాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు లియాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని TGMS నాగసముద్రాల స్కూల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమంకు కోహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. అభిలాష్జాజరై విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా SI మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు.



పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య పాఠశాల

పర్యవేక్షణ లేని విద్యాశాఖ అధికారులు

ప్రైవేట్ ఆటోలతో పిల్లలను ఇండ్లకు చేరవేస్తున్న దృశ్యాలు

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 25 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల పరిస్థితి రోజురోజుకు విపరీతంగా తయారవుతుంది దాదాపు హుస్నాబాద్ పట్టణంలో పది నుంచి 15 ప్రైవేట్ పాఠశాల ఉన్నాయి అందులో సిద్దిపేట హైవేపై శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్న యాజమాన్యంపై విద్యాశాఖ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుంది నడిరోడ్డుపై స్కూలు ప్రారంభమైన సమయంలో మరియు స్కూలు విడిచి పెట్టే సమయంలో విద్యార్థులను రోడ్డుపై నిల్చోపెట్టి వారి యొక్క ప్రాణాలతో పాఠశాల చెలగాటమాడుతున్నారుతల్లిదండ్రులు ఎంత మొత్తుకున్నా పాఠశాల యజమాన్యం మాకు ఏం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తుందిసాయంత్రం నాలుగున్నర ప్రాంతంలో జాతీయ రహదారిపై దాదాపు పది నుంచి 15 ప్రైవేట్ ఆటోలు మరియు పిల్లలను ఒకేసారి బయటకు పంపడంతో పిల్లలు దారిన పోయే బాటసారులను లిఫ్ట్ అడుక్కుంటూ రోడ్ పైన ఆడుకుంటున్నారు మరి అటువైపుగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు భారీ లారీలు రోడ్డుపైన వెళుతున్నాయి కానీ యాజమాన్యం మాత్రం స్కూలు లోపల ఉంటూ మాకేం పట్టదు అన్నట్టుగా చోద్యం చూస్తుందిమరి విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నట్టు అసలు స్కూల్ లను పర్యవేక్షిస్తున్నారా వాటిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా గ్రౌండ్ ఉందా పిల్లల తరలించేందుకు పిల్లల నిష్పత్తి ప్రకారం స్కూల్ బస్సులు ఉన్నాయా లేదా ప్రైవేట్ ఆటోల తరలిస్తున్నారా అనే వివరాలు సేకరించడం లేదు అంటే ఇందులో విద్యాశాఖ అధికారుల సహకారం ఉందని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు పిల్లలను ఒకేసారి రోడ్డుపైకి వదలడంతో వారి తల్లిదండ్రులు వచ్చేవరకు పిల్లలు రోడ్డుపైన విన్యాసాలు చేస్తున్నారు మరి ఉపాధ్యాయులు వారిని కంట్రోల్ చేయడం లేదు మాకు ఏం సంబంధం లేనట్టుగా స్కూల్ లోపల ఉంటున్నారు అయితే పేరుకే కార్పొరేట్ యజమాన్యం వారికి పట్టదు పిల్లల గోస పాఠశాలలో కిటికీలు లేక వర్షం వస్తే పిల్లల యొక్క పుస్తకాలు మరియు పిల్లలు తడిచిపోతున్నారు లోపల సౌకర్యాలు లేకున్నా బయటకు మాత్రం సౌకర్యాలు ఉన్నట్టుగా కార్పొరేట్ పాఠశాల భూతద్దంలో చూపిస్తున్నాయి ఇదంతా తంతు జరుగుతున్న ప్రైవేట్ పాఠశాల పరిస్థితిపై మండల విద్యాధికారి చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు? అంటే వారికి ప్రైవేట్ స్కూల్ లపై విచారణ చేయవలసిన అవసరం లేదా అనే అనుమానం తల్లిదండ్రులు కలుగుతుంది మరియు ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థికి దాదాపు 14 వేల రూపాయల పుస్తకాలు బుక్స్ తీసుకుంటున్నారు మరి తల్లిదండ్రుల యొక్క కష్టాన్ని దోచుకుంటున్న ప్రభుత్వ అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదు విద్యార్థి సంఘాలు గోల చేసిన రాజకీయ పార్టీ గోల చేసిన విద్యాధికారి నాకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తుంది ఇకనైనా అధికారులు మేల్కొని శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించి ప్రైవేటు ఆటోలను నివారించి పాఠశాలలో బస్సులను ఏర్పాటు చేయించి మరియు పార్కింగ్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యా వ్యవస్థ యొక్క విలువలు కాపాడాలని తల్లిదండ్రులు హుస్నాబాద్ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు

గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దు

ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలి

వాయిస్ టుడే ప్రతిని ధి జూన్ 25 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సంధ్య, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో ఎడ్యుకేషనల్ హబ్‌గా మారనున్నహుస్నాబాద్ నియోజకవర్గం

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడిగా ప్రజల్లో స్థానం సంపాదించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 25 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు తీసుకోవచ్చని రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సంవత్సరంలోనే హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాల విద్యా సంవత్సరం ప్రారంభం కావాలనే పట్టుదలతో మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. హుస్నాబాద్ వెనుకబడ్డ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా కరీంనగర్ కు లా కాలేజ్ కూడా మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు పార్టీలకు అతీతంగా అందరూ అండగా నిలవాలని కోరారు.

రాజకీయంగా నా ఉన్నతిని తట్టుకోలేక నాపై దాడి!

ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చా.

పిర్జాదిగూడ మాజీ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రి నాయక్

వాయిస్ టుడే న్యూస్, జూన్ 24 మేడిపల్లి : మేడిపల్లి బాపూజీ నగర్ లోని పేద ప్రజల నుండి అక్రమంగా గుంజుకున్న ఇంటి పట్టాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ఆదేశం..గత సంవత్సర కాలంగా మేడిపల్లిలోని బాపూజీ నగర్లో నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలు కొంతమంది భూకబ్జాదారులు,స్థానిక రాజకీయ నాయకులు కలిసి ముఠాగా ఏర్పడి గుంజుకున్నారని తెలిసి శ్రీలత బద్రు నాయక్, బాధితుల తరపున పోరాటం చేస్తున్న విషయం మనకు తెలిసిందే! బాధితుల న్యాయం కోసం స్థానిక ఎమ్మార్వో, %=ణూ%, మేడ్చల్ జిల్లా కలెక్టర్ నీ కలిసి ఫిర్యాదు చేసిన గాని పట్టించుకోకపోవడంతో ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ దగ్గరికెళ్ళి బాధితుల తరపున ఫిర్యాదు చేయడం జరిగింది. దాంతో బాధితులకు న్యాయం చేస్తానని జాతీయ ఎస్టి కమిషన్ హామీ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా మే 15వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్ట ర్ ని, రాచకొండ కమిషనర్ ని జాతీయ ఎస్టీ కమిషన్ ముందు హాజరు అయి వివరణ ఇవ్వాలని సమన్లు జారీ చేసింది. దీంతో హైదరాబాదులోని దిల్ కుషా గెస్ట్ హౌస్ లో జరిగిన విచారణ లో జాతీయ %ూ% కమిషన్ ముందు మేడ్చల్ జిల్లా కలెక్టర్, పోలీస్ డిపార్ట్మెంట్ వారు హాజరై తమ వివరణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని కమిషన్ ముందు వివరణ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా జాతీయ %ూ% కమిషన్ బాపూజీ నగర్ లో నీ ప్రభుత్వ%శీ% ఇచ్చిన ఇంటి పట్టాలను కొంత మంది కబ్జాదారులు, రాజకీయ నాయకులు గుంజుకున్న విషయాన్ని తీవ్రంగా పరిగణించి

మొత్తం 86 పట్టాలలో దాదాపు 75 పట్టాలను బండారి యాదగిరి, మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ ముఠాగా ఏర్పడి అమాయక ప్రజలను బలవంతంగా గుంజుకోవడాన్ని, గెస్ట్ హౌస్ కట్టుకోవడం, ఎవరు రాకుండా సీసీ కెమెరాలు అమర్చడం తీవ్రంగా పరిగణిస్తూ రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు వెంటనే నిరుపేదల నుండి గుంజుకున్న 75 పట్టాలను వెంటనే స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని, బాధితులు ఫిర్యాదు చేస్తే పట్టించుకోని మేడిపల్లి ఎమ్మార్వో పై సమగ్ర విచారణ జరిపించి 30 రోజుల లోపు తీసుకున్న చర్యలను నివేదిక సమర్పించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు జాతీయ ఎస్టీ కమిషన్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా బాధితులకు రక్షణ కల్పించాలని రాచకొండ కమిషనర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు బాధితులతో కలిసి శ్రీలత బద్రి నాయక్, తన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తనను బాధితుల తరపున కోట్లాడకుండా ఉండడానికి భయ భ్రాంతులకు గురి చేశారని అయినప్పటికీ భయపడకపోవడంతో, అందరి ముందే నాపై దాడి ప్రయత్నం చేశారని దీంతో కూడా భయపడకపోవడంతో నేను ఢిల్లీ వెళ్లి జాతీయ ఎస్టీ కమిషన్ ను ఫిర్యాదు చేయడంతో మాజీ మేయర్ అమర్ సింగ్ ముఠా సభ్యుల కబ్జాలు బయటపడతాయని భయంతో పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న నన్ను అకారణంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ని తప్పుదోవ పట్టించి ఎటువంటి నోటీసు లేకుండా వివరణ లేకుండా నన్ను మహిళ అధ్యక్షురాలు పదవి నుండి ఆకారణంగా తొలగించి మొన్ననే టిఆర్ఎస్ నుండి వచ్చిన, ఆంధ్రకు చెందిన మహిళకు మహిళా అధ్యక్షురాలు పదవి మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ మరియు వారి ముఠా సభ్యులు ఇప్పించి, నన్ను మానసిక వేధించే ప్రయత్నం చేశారు. కానీ నేను భయపడలేదు!

ప్రజల కోసమే రాజకీయాల్లో వచ్చాను రాజకీయ సమస్యలను ఎదురుకోవడానికి ప్రత్యర్థుల పన్నాగాన్ని, కుట్రలను ఎదుర్కోవడానికి అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ సిద్ధం ఉద్యమాల గడ్డ తుంగతుర్తి బిడ్డగా, కాకతీయ నగర్ మహిళగా టిఆర్ఎస్ పార్టీ నుండి కొత్తగా వచ్చిన మాజీ మేయర్ అమర్ సింగ్ గారి ముఠా సభ్యుల ఆగడాలను తరిమి కొడతానని, వారి ముఠా సభ్యుల దౌర్జన్యాలను, అక్రమాలను, వసూళ్లను అడ్డుకుంటున్నాననే భయంతో , రాజకీయంగా నా ఉన్నతిని తట్టుకోలేక మరోసారి నాపై దాడి చేసే అవకాశం కూడా ఉంది.

అయినా భయపడను

ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో ఉన్న పార్టీ ప్రభుత్వాన్ని బదనాం చేసే కార్యక్రమం చేస్తే కచ్చితంగా అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఆంగోత్ బద్రి, మూడు పద్మ, గుగులోతు వసంత, గూగులోత్ సౌందర్య, పత్తి భాయి మరియు బంజారా నాయకులు గూగులోత్ శ్రీనివాస నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.